ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM

వార్త న్యూస్ యాప్
డౌన్లోడ్ చేసుకోండి
DOWNLOAD
fb.com/vaartha Digital

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupati, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
16-08-2025,శనివారం

# జీఎస్టీలో భారీ సంస్కరణలు



.సామాన్యుడికి భారీ ఊరట
.కేంద్ర ప్రభుత్వం దేశ పన్నుల వ్యవస్థలో భారీ మార్పులకు సిద్ధమవుతోంది.
.కేవలం 5% మరియు 18% మాత్రమే ఉండేలా మార్పులు చేయనున్నారు.

**న్యూఢిల్లీ,ఆగస్టు 5:**స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రధాని మోదీ చేసిన డబుల్ దీపావళి హామీ ఇప్పుడు కార్యరూపం దాల్చనుంది.కేంద్ర ప్రభుత్వం దేశ పన్నుల వ్యవస్థలో భారీ మార్పులకు సిద్ధమవుతోంది.పన్నుల భారం తగ్గించేందుకు,వినియోగాన్ని పెంచేందుకు,ఒక చక్కటి పథకాన్ని అమలు చేయబోతోందని విశ్వసనీయ సమాచారం.ప్రస్తుతం జీఎస్టీలో5,12 ,18,28 వంటి పన్నుశ్లాబులు ఉన్నాయి.కానీ కొత్తప్రతిపాదన ప్రకారం,కేవలం 5 మరియు18మాత్రమే ఉండేలా మార్పులు చేయనున్నారు.ఇది వినియోగదారులకు నేరుగా లాభాన్ని అందించనుంది.12శాతం వస్తువుల పై తక్కువపన్ను ఇప్పుడు 12శాతం శ్లాబులో ఉన్న 99 వస్తువులను 5పన్నుశ్లాబులోకి తేర్చనున్నారు.దీనివల్ల నిత్యావసర వస్తువుల ధరలుతగ్గే అవకాశం ఉంది.ఇదిప్రధానంగా మధ్యతరగతికి పెద్దఊరట.ఈమార్పులో 28శాతం పన్నుఉన్న 90వస్తువులు ఇకపై 18శాతం పన్నుతో అందుబాటులోకి రానున్నాయి.దీనివల్ల ఏసీ,ఫ్రిజ్, వాషింగ్ మెషీన్ వంటి గృహోపకరణాల ధరలు గణనీయంగా తగ్గే సూచనలు కనిపిస్తున్నాయి.పొగాకు,గుట్కా,సిగరెట్లు వంటి ఆరోగ్యానికి హానికరమైన వస్తువులపై 40శాతం ప్రత్యేకపన్ను విధించాలని ప్రతిపాదించారు.కేంద్ర ఆర్థిక శాఖ గణాంకాల ప్రకారం,జీఎస్టీ ఆదాయంలో 67వంతు18శ్లాబు నుంచే వస్తోంది.ఇది కేవలం 5నుంచి7 వస్తువుల వరకే పరిమితం కానుంది.మిగతా విలువైన వస్తువులపై ప్రస్తుతం ఉన్నపన్ను రేట్లుకొనసాగుతాయి.ఇప్పటికీ పెట్రోలియం ఉత్పత్తులు జీఎస్టీ పరిధిలోకిరావు.వజ్రాలు,విలువైన రాళ్లపై ప్రస్తుతం ఉన్న పన్నే కొనసాగనుంది.దీనిపై ఎలాంటి మార్పులూ ప్రస్తావించలేదు.



## త్వరలోనే ఏపీలో 2,511 ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్

.ఆంధ్రప్రదేశ్‌లో నిరుద్యోగులకు ఇది శుభవార్త >>2
.రాష్ట్రంలోని విద్యుత్ సంస్థలలో 2,511 ఉద్యోగాల భర్తీ
.1,711 జూనియర్ లైన్మెన్ మరియు 800 ఏఈఈ పోస్టులు
.ఆర్థిక భారం లేకుండా భర్తీ ప్రక్రియ,త్వరలోనే నోటిఫికేషన్ విడుదల

## అక్రమంగా సరోగసీ దందా.. నిందితుల అరెస్టు



**హైదరాబాద్,ఆగస్టు16:** మేడ్చల్ జిల్లాలో అక్రమంగా సరోగసీ దందా నిర్వహిస్తున్న ఒక ముఠాను పోలీసులు అరెస్టు చేశారు.ఒక అపార్ట్‌మెంట్‌లో ఈదందా జరుగుతోందని సమాచారం అందుకున్న పోలీసులు దాడులు చేసి,లక్ష్మీరెడ్డి (45) మరియు ఆమె కుమారుడు నరేందర్ రెడ్డి (23)లను అరెస్టు చేశారు.ఈ అక్రమ సరోగసీ వ్యవహారానికి అంగీకరించిన మహిళలతో సహా మొత్తం తొమ్మిది మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు.ఈ దాడుల్లో రూ.6.74 లక్షల నగదు,కొన్నిబాండ్ పేపర్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.అంతర్రాష్ట్ర ఏజెంట్ల నెట్‌వర్క్ పోలీసుల దర్యాప్తులో ఈ ముఠాకు అంతర్రాష్ట్ర నెట్‌వర్క్ ఉన్నట్లు బయటపడింది.ఆంధ్రప్రదేశ్, కర్ణాటక,మహారాష్ట్ర మరియు తెలంగాణ >>2

# బంగాళాఖాతంలో అల్పపీడనం దంచుడే దంచుడే.



**హైదరాబాద్,ఆగస్టు16:** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో తెలుగు రాష్ట్రాలైన తెలంగాణ,ఆంధ్రప్రదేశ్‌లో భారీ వర్షాలు కురుస్తున్నాయి.భారత వాతావరణ శాఖ హెచ్చరికల ప్రకారం,మరో రెండు రోజులు (ఆగస్టు 1718,2025) ఈ రాష్ట్రాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కొనసాగే అవకాశం ఉంది.హైదరాబాద్‌తో సహా పలు జిల్లాల్లో శుక్రవారం అర్ధరాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి,దీంతో హైదరాబాద్ నగరం చిత్తడైంది.ఆరెంజ్ అలర్ట్ జారీ,అతి భారీవర్షాల హెచ్చరిక తెలంగాణలో హైదరాబాద్,నిర్మల్,నిజామాబాద్, జయశంకర్ భూపాలపల్లి,ములుగు,భద్రాద్రికొత్తగూడెం,సంగారెడ్డి,కామారెడ్డి,మెదక్ జిల్లాలకు ఆగస్టు16,2025న అతి భారీవర్షాల హెచ్చరికతో ఆరెంజ్అలర్ట్ జారీ చేయబడింది.ఉమ్మడి కరీంనగర్,మహబూబాబాద్ జిల్లాల్లో కూడా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది.ఆంధ్రప్రదేశ్‌లో ఏలూరు,పశ్చిమ గోదావరి,కృష్ణా,ఎన్టీఆర్,గుంటూరు,బాపట్ల,పల్నాడు, ప్రకాశం,నంద్యాల జిల్లాల్లో భారీ వర్షాలతో పాటు 4050 కి.మీ/గంట వేగంతో ఈదురు గాలులు వీస్తాయని హెచ్చరించారు.హైదరాబాద్‌లో ప్రభావం గతరాత్రి (ఆగస్టు1516,2025) హైదరాబాద్‌లో కురిసిన భారీ వర్షాలతో ఎల్లారెడ్డిగూడ,యూసఫ్‌గూడ,కృష్ణానగర్,శ్రీనగర్ కాలనీ వంటి ప్రాంతాలు నీటమునిగాయి.500కుపైగా బైకులు వరద నీటిలో చిక్కుకున్నట్లు అధికారులు అంచనా వేశారు. సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు అత్యవసరం లేనిదే బయటకు రావద్దని, మధ్యాహ్నం 3గంటల్లోగా ఇళ్లకు చేరుకోవాలని సూచించారు. హిమాయత్‌సాగర్ రిజర్వాయర్‌లో ఒకగేట్‌ను తెరవడానికి అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.తీసుకుంటున్న జాగ్రత్తలు సహాయక చర్యలు:తెలంగాణ ప్రభుత్వం అన్ని జిల్లాల్లో సహాయక చర్యలను>>2

## ఫ్యాన్సీ నంబర్ ప్లేట్ ధరల పెంపు - 9999కి రూ. 1.5 లక్షలు, కొత్త స్లాబులు




**హైదరాబాద్,ఆగస్టు16:**తెలంగాణ రవాణా శాఖ ఫ్యాన్సీ నంబర్ ప్లేట్ల ప్రాథమిక ధరలను 200 300 పెంచుతూ ఆగస్టు15,2025న ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేసింది.ఈ పెంపుతో ఏటా రూ.100 కోట్లకు పైగా ఆదాయం మరింత పెరిగే అవకాశం ఉంది.ప్రజలనుం అభ్యంతరాలు,సూచనలు స్వీకరించిన తర్వాత30 రోజుల్లోతుది నోటిఫికేషన్ జారీ చేయనున్నారు.ఆన్‌లైన్‌వేలం ద్వారా ఎక్కువ బిడ్‌చేసిన వారికి నంబర్లు కేటాయిస్తారు. కొత్తధరల వివరాలు9999నంబర్:రూ.50,000 నుంచిరూ.1.5 లక్షలకు పెంపు(200పెరుగుదల). 6666నంబర్:రూ.30,000 నుంచి రూ.1లక్షకు పెంపు.1,9నంబర్లు:రూ.50,000 నుంచి రూ.1 లక్షకు.99,999,3333,4444,5555,7777: రూ.50,000.ఇతరనంబర్లు:రూ.40,000,రూ. 30,000, రూ.20,000. సాధారణ నంబర్లు: రూ.6,000 (ద్విచక్ర వాహనాలకురూ.3,000). సీక్వెన్స్ నంబర్:రూ.2,000.కొత్త స్లాబులు:ఐదు నుంచి ఏడుకుగతంలో ఐదు స్లాబులు(రూ.50,000,రూ.30,000,రూ.20,000,రూ.10,000 ,రూ,5,000) ఉండగా, ఇప్పుడు ఏడు స్లాబులు (రూ.1.5లక్షలు,రూ.1లక్ష,రూ.50,000,రూ.40,000,రూ.30,000,రూ.20,000,రూ.6,000)అమల్లోకివస్తాయి.ఈ మార్పు ఫ్యాన్సీ>>2

## కాళేశ్వరం పై బీఆర్ఎస్ సుప్రీం కోర్ట్ కు వెళ్లే యోచన



**హైదరాబాద్,ఆగస్టు16:** కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవకతవకలపై తాజాగా కమిషన్ తన నివేదికను సమర్పించింది.ఈ నివేదికలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్,మాజీ ఇరిగేషన్ మంత్రి హరీశ్‌రావు,అలాగేపలు ఉన్నతాధికారుల పైతీవ్ర ఆరోపణలు ఉన్నట్టు వెలుగులోకి వచ్చింది.సుప్రీంకోర్టు దిశగా బీఆర్ఎస్ ఈ ఆరోపణలను ఖండించేందుకు బీఆర్ఎస్ పార్టీ న్యాయపరమైన పోరాటానికి సిద్ధమవుతోంది.కమిషన్ నివేదికను సవాలు చేస్తూ సుప్రీంకోర్టుకు వెళ్ళే ఆలోచనలో కేసీఆర్ ఉన్నారని సమాచారం. ఎర్రవల్లి ఫామ్ హౌస్‌లో కీలక సమావేశం ఈ పరిణామాల నడుమ కేసీఆర్ తన ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో హరీశ్‌రావు,బోయినపల్లి వినోద్‌కుమార్‌తో పాటు పలుముఖ్య నేతలతో సమీక్షసమా వేశం నిర్వహించారు.ప్రాజెక్టు పై జరుగుతున్న ప్రచారాన్ని ఎదుర్కోవడం,అలాగే సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేయడం గురించి ఈచర్చలో ప్రధానంగా చర్చించారు.రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలపై స్పందన స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి లక్షకోట్ల రూపాయలతో కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోయింది"అంటూ >>2



## భారత్ కు భారీ ఊరట.. సుంకాలపై వెనక్కి తగ్గిన ట్రంప్

**వాషింగ్టన్,ఆగస్టు16:** అమెరికాకు రెండోసారి అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేసిన రోజు నుంచి ట్రంప్ ప్రపంచదేశాలకు చుక్కలు చూపిస్తున్నారు. ఫస్ట్ తన దేశ ప్రజలు తర్వాతే ఇతర దేశస్తులు అంటూ విదేశీ విధానంపై కఠిన చర్యలను తీసుకుంటున్నారు. వలసవాదులపై ఉక్కుపాదాన్ని మోపడమే కాక వీసాపై పలు కఠిన నిబంధనలు అమలు చేస్తున్నారు.అక్రమ వలసదారులను అదుపులోకి తీసుకుని వారి దేశాలపై పంపిన వైనం తెలిసిందే. ఇక సుంకాలపై అధిక మొత్తాలను విధిస్తూ,ప్రపంచ దేశాలమధ్య వాణిజ్య యుద్ధాలకు తెరతీస్తున్నారు.రష్యా నుంచి చమురు అధిక మొత్తంలో కొనుగోలు చేస్తున్నదని కోపించిన ట్రంప్ భారత్ పై 50శాతం సుంకాలను విధించింది.అయితే నిన్న అలాస్కా వేదికగా రష్యా అధ్యక్షుడు పుతిన్తో ట్రంప్ జరిపిన చర్చలు అనంతరం కీలక వ్యాఖ్యలు చేశారు.మరోసారి పునఃపరిశీలిస్తాం: ట్రంప్ రష్యా నుంచి చమురు కొనుగోలు చేసే దేశాలపై ఇప్పుడు కొత్త సుంకాలు విధించడాన్ని తాను పరిగణించాల్సిన అవసరం లేదని ట్రంప్ అన్నారు.మరో రెండు లేదా మూడువారాల్లో ఈ అంశాన్ని పునఃపరిశీలిస్తామని చెప్పుకొచ్చారు.దీంతో ట్రంప్ వ్యాఖ్యలతో ప్రపంచ దేశాలకు కాస్త ఊరటనిచ్చింది. భారత్ పై అదనపు సుంకాలు.రష్యాతో చర్చలు ఈరోజు జరిగిన సమావేశంలో టారిఫ్ ల విషయం తాను కాస్త పక్కన పెట్టానని ట్రంప్ పేర్కొన్నారు. ట్రంప్ పాక్స్ న్యూస్ కు ఇచ్చిన ఈ ఇంటర్వ్యూ సమయంలో ఈ వ్యాఖ్యలు చేశారు.బహుశా రెండు లేదా మూడు వారాల్లో సుంకాల గురించి ఆలోచించాల్సి ఉంటుంది.కానీ ప్రస్తుతం మనం దాని గురించి ఆలోచించాల్సిన అవసరం లేదు అని అన్నారు.భారత్ పై తాను విధించిన అదనపు సుంకాల వల్లనే రష్యాతో సమావేశం జరిగేలా ప్రేరేపించిందని చెప్పారు.తాను సంకాలను విధించినందు వల్ల భారత్.రష్యా నుంచి చమురు కొనుగోలు ఆపేయాల్సి వచ్చిందని.అది ఆ దేశంపై ఒత్తిడి తీసుకువచ్చిందని ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు.ఇండియా అతిపెద్ద వినియోగదారుడని.. చైనాకు చాలా దగ్గరలో ఉందని అన్నారు.అయితే భారత్ ఇప్పటికే ట్రంప్ వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించింది. ట్రంప్ బెదిరింపులకు తాము లొంగలేదని, రష్యానుంచి చమురు కొనుగోలును ఆపేయలేదని భారత్ చెప్పిన విషయం తెలిసిందే.

## రేపు ఎన్డీఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థి ఎంపిక సమావేశం



**న్యూఢిల్లీ,ఆగస్టు16:**పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో దేశరాజకీయాల్లో ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది.ఉపరాష్ట్రపతి పదవికి జగదీప్ ధన్కడ్ రాజీనామాతో అనూహ్య పరిణామాలుచోటు చేసుకున్నాయి.జగదీప్ రాజీనామాను రాష్ట్రపతిద్రౌపతి ముర్ము ఆమోదించడం,తదుపరి ఉపరాష్ట్రపతి కోసం ఎన్డీఏ వేగంగా పావులను కదుపుతున్నది.ఉపరాష్ట్రపతి ఎన్నికకు కేంద్రఎన్నికల సంఘం(ఈసిఐ) తేదీలు ఖరారు చేయడంతో చరిత్రలో ఇది రెండవ మధ్యంతర ఉపరాష్ట్రపతి ఎన్నికగా నిలుస్తుంది.రేపు సాయంత్రం బీజేపీ సమావేశం బీజేపీలోని అత్యున్నత నిర్ణయాత్మక విభాగం (బీజేపీ పార్లమెంటరీ బోర్డు) ఉపరాష్ట్రపతి అభ్యర్థిని ఎంపిక చేయడం కోసం రేపు (ఆదివారం) సాయంత్రం 6గంటలకు సమావేశం కానున్నది.దీంతో ఉపరాష్ట్రపతి రేసులో ఎవరున్నారన్నచర్చ ఊపందుకుంది.ప్రస్తుత సంఖ్యాబలం ప్రకారం అధికార నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ (ఎన్డీఏ) కూటమికి చెందిన అభ్యర్థే గెలుపొందే అవకాశాలు ఉన్నందున ఆ కూటమిలో జరుగుతున్న కసరత్తు ఆసక్తికరంగా మారింది.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ,బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీనడ్డాకు ఈనిర్ణయాధికారాన్ని కట్టబెడుతూ తీర్మానం కూడా చేశారు.ప్రతిపక్ష పార్టీ అయిన ఇండియాకూటమి కూడా తనవంతు కసరత్తు చేస్తున్నది.ఎవరికి మద్దతు ఇవ్వాలి అనే అంశంపై తర్జనభర్జనలు పడుతున్నది.

## కర్ణాటకలో కొత్త విద్యా విధానం.. మాతృభాషకు సిఫారసు



**బెంగుళూరు,ఆగస్టు16:** ఆగస్టు15,2025న 79వ స్వాతంత్ర్య దినోత్సవ ఉత్సవాల సందర్భంగా ముఖ్యమంత్రి సిద్దరామయ్య కర్ణాటకనిర్దిష్ట విద్యా విధానం రూపొందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ప్రకటించారు. అక్టోబర్ 2023లో ఏర్పాటైన ప్రొఫెసర్ సుఖదేవ్ థోరట్ నేతృత్వంలోని కమిషన్ ఆగస్టు 8,2025న నివేదిక సమర్పించింది. ఈ కమిషన్ రెండు భాషల విధానం,5వ తరగతి వరకు కన్నడ లేదా మాతృభాషను బోధనా మాధ్యమంగా చేయాలని సిఫారసు చేసింది.ఈ విధానం యువత సమగ్ర అభివృద్ధికి దోహదపడుతుందని సిద్దరామయ్య తెలిపారు.500 కర్ణాటక పబ్లిక్ స్కూళ్లు, రూ. 2500 కోట్ల పెట్టుబడి సిద్దరామయ్య ప్రకారం,రూ.2500 కోట్లతో 500 కర్ణాటక పబ్లిక్ స్కూళ్లు స్థాపిస్తున్నారు. 53 లక్షల మంది విద్యార్థులకు రాగి మాల్ట్, పాలు, గుడ్లు లేదా అరటిపండ్లతో పౌష్టికాహారం, వేడి మధ్యాహ్న భోజనం అందిస్తు న్నీఎం అధికారులు గుర్తించిన బాధితులు శాలు మిశ్రా, సురేశ్‌చంద్ర మిశ్రా అని గుర్తించారు. గాయపడిన ఆర్తి మిశ్రా, రితురాజ్ మిశ్రాలు రాజవాడీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.నైపుణ్య శిక్షణ, ఉపాధి అవకాశాలు నా కెరీర్,నా ఎంపిక" నినాదంతో 812 తరగతుల విద్యార్థుల కోసం150 ప్రభుత్వ పాఠశాలల్లో వృత్తి మార్గదర్శన కార్యక్రమాలు అమలు చేస్తున్నారు. ఇప్పటివరకు 35,000 మంది విద్యార్థులు లబ్ధి పొందగా,దీనిని 2.3లక్షల మందికి విస్తరించనున్నారు.ప్రభుత్వ టూల్ రూమ్ అండ్ ట్రైనింగ్ సెంటర్లు,మల్టీ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లను బలోపేతం చేస్తున్నారు.మహిళా సాధికారత కోసం అక్కా కేఫ్‌లు మహిళల సామాజిక,ఆర్థిక సాధికారత కోసం కర్ణాటకలో స్వయం సహాయక స్త్రీ సంఘాలచే నడపబడే అక్కా కేఫ్‌ల్ను స్థాపిస్తున్నారు.హావేరి జిల్లాలో ట్రాన్స్‌జెండర్ సమాజ సభ్యులు నడుపుతున్న అక్కా కేఫ్ ఒకటి ఉంది.

## ఏపీలో 2,511 ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్

>> ఆంధ్రప్రదేశ్‌లో నిరుద్యోగులకు ఇది శుభవార్త. రాష్ట్రంలోని విద్యుత్ సంస్థలలో 2,511 ఉద్యోగాల భర్తీకి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆమోదం తెలిపారు. ఈ నిర్ణయంతో, త్వరలోనే ఈ ఉద్యోగాలకు సంబంధించిన నోటిఫికేషన్ విడుదల కానుంది. దీనిలో 1,711 జూనియర్ లైన్‌మెన్ మరియు 800 ఏఈఈ (అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్) పోస్టులను భర్తీ చేయనున్నారు. ఈ ఉద్యోగాలు నిరుద్యోగులకు మంచి అవకాశం కల్పిస్తాయి. ఆర్థిక భారం లేకుండా భర్తీ ప్రక్రియ రాష్ట్రంలోని జెన్కో, ట్రాన్స్కో వంటి విద్యుత్ సంస్థల్లో మొత్తం 7,142 పోస్టులు ఖాళీగా ఉన్నప్పటికీ, ఒకేసారి భర్తీ చేస్తే సంస్థలపై ఆర్థిక భారం పడుతుందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఈ సూచనను పరిగణనలోకి తీసుకుని, ఒకేసారి కాకుండా ఏటా క్రమం తప్పకుండా పోస్టులను భర్తీ చేయాలని నిర్ణయించారు. ఈ విధానం వల్ల సంస్థలపై ఆర్థిక భారం తగ్గడమే కాకుండా, నిరుద్యోగులకు నిరంతరంగా ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. త్వరలోనే నోటిఫికేషన్ విడుదల మొదటి దశలో, అత్యవసరమైన 2,511 పోస్టులను సాధ్యమైనంత త్వరగా భర్తీ చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ నేపథ్యంలో, సంబంధిత అధికారులు నోటిఫికేషన్ విడుదల చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ ప్రక్రియ వేగవంతం కావడంతో, ఆసక్తి ఉన్న అభ్యర్థులు తమ సన్నాహాలను ప్రారంభించవచ్చు. ఈ భర్తీ ప్రక్రియ రాష్ట్రంలో విద్యుత్ సరఫరా వ్యవస్థను మెరుగుపరచడంతో పాటు, ఉద్యోగాల కల్పనలో కీలక పాత్ర పోషిస్తుంది.

## అక్రమంగా సరోగసీ దందా.. నిందితుల అరెస్టు

>> రాష్ట్రాల్లో వీరికి ఏజెంట్లు ఉన్నారని పోలీసులు తెలిపారు. ఈ ఏజెంట్ల ద్వారా సరోగసీకి అంగీకరించే మహిళలను వీరు సంప్రదించి, ఈ అక్రమ దందాను కొనసాగిస్తున్నట్లు తేలింది. సరోగసీ చేయించుకోవాలనుకునే వారి నుంచి ఈ ముఠా రూ.10లక్షల నుంచి రూ.20లక్షల వరకు వసూలు చేసేవారని పోలీసులు వెల్లడించారు. ఈ అక్రమ వ్యాపారం సమాజంలో తీవ్రమైన పరిణామాలకు దారితీస్తుందని పోలీసులు హెచ్చరించారు. సరోగసీపై చట్టపరమైన నిబంధనలు సరోగసీ అనేది చట్టబద్ధంగా కొన్ని కఠినమైన నిబంధనలకు లోబడి మాత్రమే అనుమతించబడుతుంది. అయితే, ఈ ముఠా చట్టాన్ని ఉల్లంఘించి, లాభాల కోసం అక్రమ మార్గాలను అనుసరిస్తున్నారని పోలీసులు తెలిపారు. దీనివల్ల సరోగసీకి అంగీకరించే మహిళల ఆరోగ్యం, భద్రతకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉంది. అక్రమ సరోగసీ దందాలను అరికట్టడానికి పోలీసులు మరింత నిఘా పెంచుతున్నారని, ప్రజలు ఇలాంటి మోసగాళ్ల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

## దంచుడే .దంచుడే

>> ముమ్మరం చేయాలని అధికారులను ఆదేశించింది. ఆంధ్రప్రదేశ్‌లో నాలుగు విదీళినీ, నాలుగు బృందాలు సన్నద్ధంగా ఉన్నాయి. టోల్‌ఫ్రీ నంబర్లు (18004250101,1070,112) అందుబాటులో ఉన్నాయి. సెలవులు:కొన్ని జిల్లాల్లో విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించారు, ముఖ్యంగా భద్రాచలం, ములుగు, కొత్తగూడెం వంటి ప్రాంతాల్లో. మత్స్యకారుల హెచ్చరిక:ఆంధ్రప్రదేశ్ తీరంలో 60 కి.మీ/గంట వేగంతో గాలులు వీయవచ్చని, మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లవద్దని హెచ్చరిక జారీ చేశారు. వరద ప్రభావం తెలంగాణ: భద్రాచలంలో గోదావరి నది వరద నీటి స్థాయి 53 అడుగులకు చేరితే మూడో హెచ్చరిక జారీ చేసే అవకాశం ఉంది. రూ.10,320 కోట్ల నష్టం సంభవించినట్లు ప్రభుత్వం అంచనా వేసింది. ఆంధ్రప్రదేశ్: ప్రకాశం బ్యారేజీ వద్ద 4 లక్షల క్యూసెక్కులకు పైగా వరద ప్రవాహం రాగా, మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. ఏలూరులో 22 సెం.మీ. ముమ్మిడివరంలో 18 సెం.మీ. వర్షపాతం నమోదైంది. సలహాలు అత్యవసరం లేనిదే బయటకు రావద్దు, లోతట్టు ప్రాంతాల్లో జాగ్రత్తగా ఉండండి. ఉరుములు, మెరుపుల సమయంలో చెట్లు, కరెంట్ స్తంభాలకు దూరంగా ఉండండి. అధికారుల సూచనలను పాటించండి, ట్రాఫిక్ రద్దీని నివారించేందుకు ముందస్తు ప్రణాళిక వేసుకోండి. వాతావరణ శాఖ, అధికారుల హెచ్చరికలను పాటిస్తూ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## ఫ్యాన్సీ నంబర్ ప్లేట్ ధరల పెంపు

>> నంబర్ల డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని, ఆదాయాన్ని పెంచే లక్ష్యంతో చేపట్టారు. న్లైన్ వేలం, రిజిస్ట్రేషన్ నిబంధనలు ఫ్యాన్సీ నంబర్ల కోసం ఆన్‌లైన్ దరఖాస్తులు www.transport.telangana.gov.లో ఉదయం 8:00 నుంచి మధ్యాహ్నం 1:00 గంటల మధ్య స్వీకరిస్తారు. ఒకే నంబర్‌కు బహుళ దరఖాస్తులు వస్తే, మధ్యాహ్నం 2:00 నుంచి 4:00 గంటల మధ్య ఆన్‌లైన్ వేలం నిర్వహిస్తారు. రిజర్వ్ చేసిన నంబర్‌తో 15 రోజుల్లో వాహన రిజిస్ట్రేషన్ పూర్తి చేయాలి, లేకపోతే రిజర్వేషన్ రద్దవుతుంది. విఫల బిడ్డర్లకు 10 రిజర్వేషన్ ఫీజు తిరిగి ఇవ్వరు. ఆదాయం పెంపు లక్ష్యం, ప్రజల సూచనల కోసం నోటిఫికేషన్ ఫ్యాన్సీ నంబర్ల వేలం ద్వారా 202324లో హైదరాబాద్‌లోని ఐదు ఆర్టీఏలు రూ. 124.2 కోట్ల ఆదాయం సాధించాయి. ఈ ధరల పెంపుతో ఆదాయం మరింత పెరుగుతుందని అధికారులు భావిస్తున్నారు. ప్రాథమిక నోటిఫికేషన్‌పై 30 రోజుల్లో స్పెషల్ చీఫ్ సెక్రటరీ, ట్రాన్స్‌పోర్ట్, రోడ్స్ అండ్ బిల్డింగ్స్ డిపార్ట్‌మెంట్‌కు అభ్యంతరాలు, సూచనలు పంపాలని అధికారులు సూచించారు.

## కాళేశ్వరం పై బీఆర్ఎస్ సుప్రీం కోర్ట్ కు వెళ్లే యోచన

>> చేసిన వ్యాఖ్యలు కూడా ఈ సమావేశంలో చర్చకు వచ్చాయి. ఈ ఆరోపణలకు ఎలా ప్రతిస్పందించాలో కేసీఆర్ వ్యూహం సిద్ధం చేసినట్టు తెలుస్తోంది. ప్రజల్లోకి వెళ్లే ప్రణాళిక బీఆర్ఎస్ పార్టీపై ఇటీవల పెరుగుతున్న ప్రతికూల ప్రచారాన్ని అధిగమించేందుకు, మళ్లీ ప్రజల్లో నమ్మకం పెంచుకునేందుకు ఏ విధంగా ముందుకు సాగాలో ఈ సమావేశంలో నిర్ణయాలు తీసుకున్నట్టు సమాచారం. అసెంబ్లీ సమావేశాలు, ప్రజా సమస్యలపై చర్చలు, ప్రచార వ్యూహాలు వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. రాబోయే ఎన్నికల వ్యూహం జూబ్లీహిల్స్ ఉపఎన్నికతో పాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు సాధించేందుకు పార్టీ తీసుకోవాల్సిన చర్యలపై కూడా ఈ సమాలోచనలు జరిగాయి. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక బాధ్యతను కేటీఆర్ చూసుకుంటారని కేసీఆర్ సమావేశంలో స్పష్టం చేసినట్టు తెలుస్తోంది.

## కేసీఆర్ కారణజన్ముడు.. త్వరలోనే ఆయనపై పుస్తకం రాస్తా



**శ్రీకాకుళం, ఆగస్టు15:** తెలంగాణ రాజకీయాల్లో కీలక నాయకుడిగా ఎదిగిన మాజీముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖరరావు(కేసీఆర్) గురించి ఆసక్తికర వ్యాఖ్యలువెలువడ్డాయి. తెలంగాణ, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి మాట్లాడుతూ, కేసీఆర్ ఒక కారణజన్ముడు. ఆయన జీవితమే ఒక చరిత్ర. త్వరలోనే ఆయన్ని కేంద్రంగా చేసుకొని నేను కూడా ఒక పుస్తకం రాస్తాను"అని వెల్లడించారు. తాజాగా తెలంగాణ భవన్‌లో ప్రజాయోధుడు అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. మహేంద్ర తోటకూరి రచించిన ఈ పుస్తకం పూర్తిగా కేసీఆర్ జీవితానికి అంకితమైంది. ఈ కార్యక్రమానికి మధుసూదనాచారి హాజరై, కేసీఆర్ సాధించిన విజయాలను స్మరించుకున్నారు. ఈ పుస్తకం చాలా బాగుంది, చదివిన ప్రతి ఒక్కరికీ కేసీఆర్ జీవితం ఒక ప్రేరణగా నిలుస్తుంది"అని ఆయన ప్రశంసించారు. తెలంగాణ ప్రజల్ని ఒక్క తాటిపైకి తెచ్చిమధుసూదనాచారి మాట్లాడుతూ, తెలంగాణ బాగుపడాలంటే ప్రత్యేక రాష్ట్రం అవసరం అని కేసీఆర్ తొలినాళ్ల నుంచే భావించారు. ప్రొఫెసర్ జయశంకర్ గారి మార్గదర్శకత్వంలో పోరాటం ప్రారంభించి, నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల్ని ఒక్క తాటిపైకి తెచ్చి, 14 సంవత్సరాలపాటు శాంతియుతంగా, అహింసాత్మకంగా ఉద్యమాన్ని నడిపించారు. చివరికి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి చరిత్ర సృష్టించారు'అనిఅన్నారు. అదేవిధంగా, కేసీఆర్ పోరాట శైలి, నాయకత్వం దేశానికి ఆదర్శమని మధుసూదనాచారి పేర్కొన్నారు. ప్రత్యేక రాష్ట్రం కోసం కేసీఆర్ చేసిన త్యాగం, పట్టుదల, ధైర్యం చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడతాయి. ఆయన కేవలం తెలంగాణకే కాదు, దేశానికి కూడా ఒకఆదర్శ నాయకుడు' అనిఅన్నారు. ఇప్పటివరకు జరిగిన ముఖ్యమైన విషయాలు ప్రజాయోధుడు పుస్తకాన్ని రాసిన మహేంద్రతోటకూరి ఈ సందర్భంగా మాట్లాడుతూ, కేసీఆర్ జీవిత చరిత్రను రాయడం తనకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. కేటీఆర్ ప్రోత్సాహంతోనే తాను ఈ పుస్తకం రాయాలని అనుకున్నానని చెప్పుకొచ్చారు. మూడు నెలలు కష్టపడి కేసీఆర్ బాల్యం నుండి ఇప్పటి వరకు జరిగిన ముఖ్యమైన విషయాలు, ఉద్యమంలో ఆయన పాత్ర, ఉద్యమాన్ని ముందుకు నడిపించిన తీరు.. ప్రత్యేక రాష్ట్ర సాధన.. ఆపై తెలంగాణ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన పదేళ్లలో చేసిన అభివృద్ధి గురించి పుస్తకంలో వివరించానని ఆయన తెలిపారు. అలానే బీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్‌ల మీద కాంగ్రెస్ చేస్తున్న కుట్రలకు ఈ పుస్తకం సమాధానం చెబుతుందని మహేంద్ర చెప్పుకొచ్చారు. పుస్తకం చదివిన వారు అద్భుతంగా ఉందని తెలంగాణ కోసం కేసీఆర్ ఒక గొంతుకగా మారి దిశానిర్దేశం చేశారని గుర్తు చేశారు. తెలంగాణలోని ప్రతి ఊరిలో, చెరువులో, నల్లా నీళ్లలో, మొక్కల్లో కూడా కేసీఆర్ ఆనవాళ్లు ఉన్నాయని తెలిపా. ఎవరూ ఆయన ఆనవాళ్లను, ముద్రను చెరిపివేయలేరని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ప్రజాయోధుడు పుస్తకం చదివిన వారు అద్భుతంగా ఉందని ప్రశంసలు కురిపిస్తున్నారు. తెలంగాణ ఉద్యమ చరిత్రలో కేసీఆర్ పాత్ర సువిశాలమని, ఆయన లేకుండా తెలంగాణ రాష్ట్రం ఊహించలేమని అన్నారు. ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడానికి కష్టసుఖాలను లెక్కచేయకుండా పోరాడిన వ్యక్తి కేసీఆర్ అని ప్రశంసల వర్షం కురిపించారు.

## రేవంత్ రెడ్డిపై రాజగోపాల్ రెడ్డి వివాదాస్పద వ్యాఖ్యలు!




**హైదరాబాద్, ఆగస్టు16:** తెలంగాణ రాజకీయాల్లో ప్రస్తుతం అత్యంత చర్చనీయాంశంగా మారిన విషయం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేసిన సంచలన వ్యాఖ్యలే. కాంగ్రెస్ పార్టీలో చేరినప్పటి నుంచి మంత్రివర్గ విస్తరణలో చోటు దక్కకపోవడం ఆయన అసహనానికి కారణమైంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనను పార్టీకి ఆహ్వానించినప్పుడు మంత్రి పదవి ఇస్తామని హామీ ఇచ్చారని, కానీ ఇప్పుడు అన్నదమ్ముళ్లిద్దరికీ ఒకేసారి పదవులు ఇవ్వలేమని చెప్పడం సరైంది కాదని బహిరంగంగా ఆరోపిస్తున్నారు. రాజగోపాల్ రెడ్డి అన్నదమ్ముళ్ల రాజకీయ యాత్రలో ఇది కొత్త విషయం కాదు. ఆయన అన్న కొమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రస్తుతం భువనగిరి ఎంపీగా కాంగ్రెస్ తరఫున ఉన్నారు. ఇద్దరూ తెలంగాణ కాంగ్రెస్‌లో బలమైన నేతలుగా గుర్తింపు పొందారు. కానీ మంత్రి పదవుల విషయంలో ఇద్దరికి చోటు ఇవ్వలేమన్న పార్టీ వాదనపై రాజగోపాల్ రెడ్డి తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. అన్నదమ్ముళ్లిద్దరికి పదవులు ఇస్తే ఏం తప్పు జరుగుతుంది?" అని ఆయన ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆయన మరోసారి సీఎం రేవంత్ మీద సంచలన వ్యాఖ్యలు మరోసారి సీఎం రేవంత్‌పై సంచలన వ్యాఖ్యలు చేస్తూ వార్తల్లో నిలిచారు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. పైసలు, పదవి రెండు మీకేనా అంటూ సీఎంని ప్రశ్నించారు. శుక్రవారం నాడు సర్దార్ వల్లభ్ భాయి పటేల్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో భాగంగా. యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలం ఎల్లగిరిలో నిర్వహించిన సభకు రాజగోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మరోసారి సీఎం రేవంత్ మీద సంచలన వ్యాఖ్యలు చేశారు. వలిగొండచౌటుప్పల్ రోడ్డు బిల్లు ఆగిపోవడంతో కాంట్రాక్టర్ పని చేయడం లేదని. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ బిల్లును విడుదల చేస్తేనే సమస్య పరిష్కారం అవుతుందని ఆయన అన్నారు. గత 20 నెలలుగా మునుగోడు నియోజకవర్గంలో రోడ్లు, భవనాల కోసం ఒక్క రూపాయి కూడా ప్రభుత్వం నుంచి మంజూరు కాలేదని రాజగోపాల్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అంశంపై మంత్రిని కలిసి అడిగినా ఫలితం లేకపోయిందన్నారు. పదవి వస్తే ప్రజలకు న్యాయం జరుగుతుందని ఇదే అంశంపై వంద సార్లు తిరిగినా లాభం లేకుండా పోయింది. మరి అలాంటప్పుడూ. పదవులు మీకే. పైసలు మీకే అని ప్రశ్నించాలా వద్దా అన్నారు. అలానే మంత్రి పదవిపై స్పందిస్తూ దీని గురించి అధిష్టానం నిర్ణయం తీసుకుంటుందని, అది వచ్చే సమయంలో ఎవరూ ఆపలేరని ఆయన అన్నారు. పదవి వస్తే ప్రజలకు న్యాయం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈసందర్భంగా రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ. త్వరలో నిర్వహించబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మంచి వ్యక్తులను ఎన్నుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వారితో కలిసి తాను నియోజకవర్గ అభివృద్ధి కోసం నిధుల కోసం పోరాడతానని తెలిపారు. తాను ముఖ్యమంత్రిని కానీ, పార్టీని కానీ విమర్శించడం లేదని ఆయన మరోసారి స్పష్టం చేశారు.

## బేకరీ ఫుడ్ ఐటమ్స్ తో జర భద్రం బ్రో..



**మహబూబ్‌నగర్, ఆగస్టు16:** ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో సుమారు 2,450 బేకరీలు ఉన్నాయి, అయితే నాణ్యత ప్రమాణాలు పాటించకుండా ఆహార పదార్థాల తయారీ కారణంగా ఆరోగ్య ప్రమాదాలుపెరుగుతున్నాయి. జడ్చర్లలో క్రీ పఫ్‌లో చనిపోయిన పాము పిల్ల, మహబూబ్‌నగర్‌లో మేకు కనిపించడం వంటి ఘటనలు ప్రజలలో ఆందోళన కలిగించాయి. ఒకే ఆహార తనిఖీ అధికారి ఐదు జిల్లాలను పర్యవేక్షిస్తుండటంతో తనిఖీలు అసాధ్యంగా మారాయి. బేకరీలలో నాణ్యత లోపాలు:ఆరోగ్య ప్రమాదాలు బేకరీలలో బిస్కెట్లు, బ్రెడ్, పేస్ట్రీలు, క్రీ పఫ్‌లు, చాక్లెట్ కేకులు వంటివి చాలా మంది ఇష్టపడతారు. అయితే, తయారీ సమయంలో పరిశుభ్రతలోపాలు, కల్తీ, రసాయనపదార్థాల వాడకంవల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. బొద్దింకలు, ఈగలు, బల్లులు, ఇనుపమేకులు, పాము పిల్లలు వంటి వస్తువులు ఆహారంలో కనిపిస్తున్నాయి. రోజుకు రూ.18లక్షల వ్యాపారం జరుగుతున్నప్పటికీ, నాణ్యతా ప్రమాణాలపై పర్యవేక్షణ లేకపోవడం ఆందోళనకరం. జడ్చర్లలో క్రీ పఫ్‌లో పాము పిల్ల ఆగస్టు 13,2025న జడ్చర్లలో ఓ మహిళ తన ఇద్దరు పిల్లల కోసం కొన్న క్రీ పఫ్‌లో చనిపోయిన పాము పిల్ల కనిపించింది. ఆమె బేకరీ యాజమాన్యాన్ని ప్రశ్నించగా, సరైనసమాధానం రాకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఘటన తీవ్ర ఆందోళన కలిగించి, ఆహార భద్రతపై చర్చను రేకెత్తించింది. మహబూబ్‌నగర్‌లో మేకుఘటన గత నెలలో మహబూబ్‌నగర్‌లో ఓ యువకుడు క్రీ పఫ్ తింటుండగా అందులో పెద్ద ఇనుపమేకు కనిపించింది. ఈఘటన బేకరీలలో పరిశుభ్రత, నాణ్యతలోపాలను మరోసారి బహిర్గతం చేసింది. యువకుడు దుకాణదారునికి ఫిర్యాదుచేసినప్పటికీ, తగిన చర్యలు తీసుకోలేదు. ఆహార తనిఖీల కొరత:ఒకే అధికారి భారం ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఐదు జిల్లాలను కలిగి ఉండగా, కేవలం ఒకే ఆహార తనిఖీ అధికారి నీలిమ పర్యవేక్షణ చేస్తున్నారు. ఈ పెద్ద విస్తీర్ణంలో తనిఖీలు నిర్వహించడం ఒక్కరితో సాధ్యం కాదు. కనీసం 10 మంది అధికారులు, వారి కింద సిబ్బంది అవసరమని నిపుణులు సూచిస్తున్నారు. కొత్తగా నియమితులైన అధికారులు శిక్షణలో ఉండటంతో, ప్రస్తుతం ఆహార నియంత్రణ శాఖ నిద్రాణస్థితిలో ఉంది. నీలిమ ప్రకారం, సిబ్బంది పూర్తిస్థాయిలో చేరిన తర్వాత తనిఖీలు విస్తృతంగా నిర్వహిస్తామని తెలిపారు. బేకరీలతో పాటు ఇతర ఆహార కేంద్రాలపై తనిఖీలు బేకరీలతో పాటు హోటల్స్, రెస్టారెంట్లు, టిఫిన్ సెంటర్లు, స్వీట్ షాపులు, వసతి గృహాలలో అందించే ఆహార నాణ్యతపై కూడా ఆహార తనిఖీ అధికారులు పర్యవేక్షణ చేయాలి. అయితే, సిబ్బంది కొరతతో ఈ ప్రక్రియ పూర్తిస్థాయిలో జరగడం లేదు. గతంలో జరిగిన కొన్ని తనిఖీలలో నాణ్యత లేని, గడువు ముగిసిన పదార్థాలు, అపరిశుభ్ర వాతావరణం బయటపడ్డాయి. సూచనలు, చర్యలు ప్రజలకు సలహా:బేకరీ ఉత్పత్తులు కొనే ముందు తాజాదనం, ప్యాకేజింగ్, గడువు తేదీని తనిఖీ చేయండి. అనుమానాస్పద వస్తువులు కనిపిస్తే స్థానిక ఆహార తనిఖీ విభాగానికి ఫిర్యాదు చేయండి. అధికారుల చర్యలు:నాణ్యత లోపాలు గుర్తిస్తే బేకరీలపై జరిమానాలు విధించడం, లైసెన్స్ రద్దు చేయడంవంటి చర్యలు తీసుకోవాలి. ఉదాహరణకు, మహబూబ్‌నగం 'లోని మోడ్రన్‌బేకరీకి రూ.5,000 జరిమానా విధించారు. సిబ్బందినియామకం:ఆహారనియంత్రణ శాఖలో అదనపు అధికారులనునియమించి, తనిఖీలను క్రమం తప్పకుండా నిర్వహించాలి. సహాయక సంఖ్యలు:ఆహార నాణ్యత సమస్యలపై ఫిర్యాదు చేయడానికి టోల్‌ఫ్రీ నంబర్ 18004251125 లేదా స్థానిక ఆహార భద్రత కార్యాలయాన్ని సంప్రదించండి.

## ఓటీటీలోకి రొమాంటిక్ మూవీ తలైవా తలైవి




**టాలీవుడ్, ఆగస్టు16:** ఈ మధ్య ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లు నిజంగా బిజీగా మారాయి. సినిమా లవర్స్‌కి ఎప్పుడూ ఎంటర్‌టైన్‌మెంట్ అందుబాటులో ఉందనే చెప్పాలి. థియేటర్లలో సినిమా చూడలేని వారు, ఇంట్లోనే కొత్త సినిమాలు చూస్తూ ఖుషీగా ఉన్నారు. తాజాగా ఎన్టీఆర్-హృతిక్ రోషన్ కాంబినేషన్‌లో వచ్చిన వార్ 2 సినిమాకి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఆగస్టు 14న థియేటర్లలో రిలీజ్ అయిన ఈ యాక్షన్ డ్రామా, మొదటి రెండు రోజుల్లోనే రూ.100 కోట్లు వసూలు చేసింది. ఇక రజినీకాంత్ నటించిన కూలీ కూడా అదే రోజు థియేటర్స్‌కి వచ్చింది. ఓపెనింగ్ డేలోనే రూ.150 కోట్లు రాబట్టింది. ఈ రెండు సినిమాలు వరల్డ్‌వైడ్‌గా కలెక్షన్ల పరంగా దుమ్ము రేపుతున్నాయి. థియేటర్స్ లో కాకుండా ఓటీటీలో కూడా సందడి కేవలం థియేటర్స్‌లోనే కాదు, ఓటీటీలో కూడా భారీగా సినిమాలు వచ్చేస్తున్నాయి. రీసెంట్‌గా మంచి టాక్ తెచ్చుకున్న ఓ సూపర్ హిట్ మూవీ ఇప్పుడు ఓటీటీలోకి అడుగుపెడుతోంది. సూపర్ స్టార్ విజయ్ సేతుపతి మరియు నిత్యా మీనన్ జంటగా నటించిన సినిమా తలైవా తలైవి. ఈ సినిమాను తెలుగులో సార్ మేడమ్ పేరుతో విడుదల చేశారు. తమిళంలో హిట్ అయిన ఈ మూవీ, తెలుగులోనూ మంచి స్పందన దక్కించుకుంది. ఫ్యామిలీ డ్రామా-హ్యూమర్ మిక్స్ ఈ సినిమా ఫ్యామిలీ ఎమోషన్స్ తో పాటు కామెడీతో నిండిపోయింది. డైరెక్టర్ పాండిరాజ్ తన మంత్రమత్తు మంత్రంతో ప్రేక్షకులను ఆకట్టుకున్నాడు. ఈ సినిమా నిర్మాతగా సత్య జ్యోతి ఫిలిమ్స్, గిబి త్యాగరాజన్ సమర్పణలో సెంథిల్ త్యాగరాజన్ పని చేశారు. ఓటీటీలో విడుదల తేదీ వచ్చేసింది! ఈ సినిమాలోని ఓటీటీ రైట్స్‌ను అమెజాన్ ప్రైమ్ వీడియో సొంతం చేసుకుంది. ఆగస్టు 22 నుంచి ఈ సినిమా స్ట్రీమింగ్‌కు అందుబాటులో ఉంటుంది. ఈ సినిమా కోసం ప్రేక్షకులు ఎప్పటి నుంచో ఎదురుచూస్తున్నారు. థియేటర్‌లో మిస్ అయిన వాళ్లు ఇప్పుడు ఇంట్లోనే ఈ హార్ట్ టచింగ్ ఫ్యామిలీ డ్రామా చూడొచ్చు. ఇక చూడాలి మరి-సార్ మేడమ్ ఓటీటీలో ఎలాంటి రికార్డులు సెట్ చేస్తుందో!




## రెండు రోజుల్లోనే రూ. 108 కోట్లు వసూలు చేసిన వార్ 2

**టాలీవుడ్, ఆగస్టు16:** బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్, తెలుగు యంగ్ టైగర్ జూనియర్ఎన్టీఆర్ కలిసి నటించిన యాక్షన్ థ్రిల్లర్ వార్ 2 బాక్సాఫీస్ వద్ద దుమ్మురేపుతోంది. ఆగస్టు14న స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా విడుదలైన ఈచిత్రం, మొదటి రెండు రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా అద్భుతమైన వసూళ్లు సాధించింది. 2 రెండు రోజుల్లోనే. 108 కోట్ల క్లబ్‌లోకి మొదటి రోజు మిశ్రమ స్పందన వచ్చినప్పటికీ సినిమా రూ. 51.50 కోట్లు వసూలు చేసింది. అయితే రెండో రోజు స్వాతంత్ర్య దినోత్సవ సెలవు కావడంతో భారీగా పుంజుకుంది. ఒక్క రోజే రూ.56.50 కోట్లు సాధించి, మొత్తం వసూళ్లు రెండు రోజుల్లోనే 108 కోట్లకు చేరాయి. దీంతో 2025లో అత్యంత వేగంగా 100 కోట్ల క్లబ్‌లోకి చేరిన చిత్రాలలో ఒకటిగా నిలిచింది. హృతిక్-ఎన్టీఆర్ కాంబినేషన్‌కు స్పందనఈ సినిమాలో హృతిక్ రోషన్ కబీర్ అనే ఏజెంట్‌గా కనిపిస్తే, జూనియర్ ఎన్టీఆర్ ప్రతినాయకుడి పాత్రలో పవర్‌ఫుల్‌గా మెప్పించారు. ముఖ్యంగా ఇద్దరి మధ్య వచ్చే యాక్షన్ సన్నివేశాలు ప్రేక్షకులను సీటు ఎడ్జ్‌లో కూర్చోబెట్టేలా చేశాయి. ఉత్తర భారతంలో హృతిక్ స్టార్‌డమ్ సినిమాకు ప్లస్‌గా పనిచేస్తుండగా, తెలుగు రాష్ట్రాల్లో ఎన్టీఆర్ ఇమేజ్ భారీ కలెక్షన్లకు దోహదపడుతోంది. రజనీకాంత్ కూలీతో పోటీ వార్ 2 విడుదలకు ముందు నుంచే రజనీకాంత్ నటించిన కూలీతో బాక్సాఫీస్ పోటీ ఉంటుందని ఊహించబడింది. కానీ ఆ పోటీని ఎదుర్కొంటూ, తన సత్తాను చాటుకుంటూ వార్ 2రికార్డు స్థాయి వసూళ్లు సాధిస్తోంది. భారీ నిర్మాణ విలువలు-అద్భుత యాక్షన్ యశ్ రాజ్ ఫిలిమ్స్ నిర్మించిన ఈ చిత్రానికి అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహించారు. కియారా అద్వానీ, అనిల్ కపూర్, అశుతోష్ రాణా వంటి నటులు కీలక పాత్రల్లో నటించారు. భారీ స్థాయిలో తెరకెక్కిన యాక్షన్ ఘట్టాలు, టాప్ నాచ్ టెక్నికల్ విలువలు సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

## గంజాయి మత్తు.. అంధకారంలో యువత భవిత

**హైదరాబాద్, ఆగస్టు16:** తల్లిదండ్రులు ఇద్దరూ ఉద్యోగస్తులు. ఉదయం ఇంటినుంచి ఉద్యోగం కోసం వెళ్లి రాత్రికి చేరుకుంటారు. ఇద్దరూ కష్టపడితే తప్ప ఇల్లు గడవని పరిస్థితి నేడు. పిల్లలపై గంపెడన్నీ ఆశలతో కష్టపడి, స్కూలు కోసం వేలకువేలు ఫీజులు కడుతూ, వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసేందుకు ప్రయత్నిస్తారు. పిల్లలు చేతికి అందివస్తే, వారి అభివృద్ధిని చూసి, తృప్తి చెందుతారు. కానీమాయదారిలోకం పిల్లల్ని, యువతను బుద్ధిగా ఎదిగేందుకు సహకరించేందుకు. పాడైపోయేందుకు అన్నిదారులు వీరికిసాయం చేసేందుకు యత్నిస్తుంటాయి. అందుకే తల్లిదండ్రులు ఎంత, బిజీగా ఉంటున్నా పిల్లలపై నిరంతర పర్యవేక్షణ అవసరం. యువత ఈ మత్తుకుబానిసై భవిష్యత్తును అంధకారంలోకినెట్టుకుంటున్నారు ఎందుకు ఇదంతా చెబుతున్నారని అనుకుంటున్నారా? ఇటీవల గంజాయి నగరాల్లోనే కాదు, పట్టణాలు, గ్రామాలకు సైతం చాపకింద నీరులా ప్రవహిస్తున్నది. ఒకప్పుడు బిగ్ సిటీస్ పరిమితమైన గంజాయి నేడు అంతటా పాకిపోతున్నది. ఎక్కడ పడితే అక్కడ విరివిగా లభిస్తుంది. దీంతో ఎంతోమంది యువత ఈ మత్తుకుబానిసై భవిష్యత్తును అంధకారంలోకి నెట్టుకుంటున్నారు. అక్రమార్జనకు అలవాటు పడ్డ కొందరు చాక్లెట్ల మాదిరి ఎక్కడికక్కడ గంజాయి అమ్మేస్తుంటే మరికొందరు చాక్లెట్ల రూపంలో దీన్నివిక్రయిస్తున్నారు. ఇలా వివిధ రూపాల్లో గంజాయి యువత చెంతకు చేరుతూ వారి జీవితాలతో ఆడుకుంటున్నది. గంజాయిని అడ్డుకునే మార్గాలులేవా? రెండు తెలుగు రాష్ట్రాలలో రోజుకు ఒక కేసు అయినా గంజాయి వార్తలు ఉంటున్నాయి. ప్రభుత్వం, అధికారులు, పోలీసులు ఎన్ని చర్యలు తీసుకుంటున్నా గంజాయి సరఫరాను మాత్రం అడ్డుకట్టవేయలేకపోతున్నారు. దీంతో ఎంతోమంది యువత ఈ మత్తుకు బానిగా జీవిస్తున్నారు. గంజాయి కోసం అక్రమాలు, దొంగతనాలు వంటి నేరాలకు పాల్పడుతున్నారు. విపరీత ప్రవర్తనతో కన్నవారికి గుండెకోత మద్యపానం, దూమపానం ఆరోగ్యానికిహానికరం. కానీడ్రగ్స్, హెరాయిన్, కొకైన హాషం ఆయిల్, గంజాయి, హైడ్రోఫోనిక్ గంజాయి వంటివీటికి ఒక్కసారి అలవాటు పడితే ఇక దీనికి బానిసకాకతప్పదు. వీటిని తీసుకోకపోతే చచ్చిపోతామేమోనన్న భ్రమలోకి తీసుకుపోయి మానసికంగా, శారీరకంగా ఎంతో కుంగదీస్తాయి. తెలంగాణలో దేశ విదేశాల నుంచి గంజాయి సరఫరా తెలంగాణలో దేశవిదేశాల నుంచి గంజాయి సరఫరా అవుతున్నట్లు పోలీసులు చెబుతున్నారు. ప్రధానంగా బ్యాంకాక్, నైజీరియా, థాయ్లాండ్, మలేషియా సహా ఇతర దేశాల నుంచి గంజాయి, రాష్ట్రంలోకి చేరుతోందని అంటున్నారు. ఒడిశా, తమిళనాడు, మహారాష్ట్ర నుంచి గంజాయి రాష్ట్రంలోకి సరఫరా అవుతుందని అధికారిక గణాంకాలు చెబుతున్నాయి. విచక్షణ కోల్పోయి వింతగా ప్రవర్తించే స్థాయికి దిగజారుస్తాయి. రాష్ట్రంలో ఎక్కడో ఒక చోట గంజాయిని పోలీసులు తరచూ పట్టుకుంటూనే ఉన్నారు. సరఫరాను అడ్డుకుంటూ బాధ్యులపై చర్యలు తీసుకుంటున్నారు. అయినా ఈ సరఫరాకు అడ్డుకట్ట వేయలేక పోతున్నారు.



## కట్టిపడేస్తున్న బొగత జలపాతం పరవళ్లు

**హైదరాబాద్, ఆగస్టు16:** తెలంగాణలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా బొగత జలపాతం ఉప్పొంగుతోంది. ఎగువ ప్రాంతాల నుంచి నీరు భారీగా వచ్చి చేరడంతో, ఈ జలపాతం అందాలు పర్యాటకులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. దీన్నే తెలంగాణ నయాగరా అని కూడా పిలుస్తుంటారు. ప్రస్తుతం జలపాతం వద్ద నీటి ఉధృతి అధికంగా ఉంది. వర్షాలు పడుతున్న సమయంలో బొగత అందాలు మరింత ఆహ్లాదకరంగా ఉంటాయి. ఇక్కడ పర్యాటకులు ఈత కొలనులో సరదాగా గడపవచ్చు. బొగత జలపాతాన్ని సందర్శించడానికి ఇదే సరైనసమయమని స్థానికులు అంటున్నారు. దీనితో పాటు చుట్టూ ఉన్న దట్టమైన అటవీ ప్రాంతం, పచ్చని ప్రకృతి పర్యాటకులను మంత్రముగ్ధులను చేస్తాయి. బొగత జలపాతం ఎక్కడ ఉంది? బొగత జలపాతం ములుగు జిల్లా, వాజేడు మండలం, చీకుపల్లి సమీపంలో ఉంది. ఈ జలపాతం హైదరాబాద్‌కు 290 కిలోమీటర్ల దూరంలో ఉంది. హైదరాబాద్ నుంచి బొగత చేరుకోవాలంటే వరంగల్ మీదుగా వెళ్లాలి. వరంగల్ నుంచి బొగత జలపాతం 140 కిలోమీటర్ల దూరంలో ఉంది. వరంగల్ నుంచి ఆరేపల్లి, ఆత్మకూరు, ములుగు, పస్రా, తాడ్వాయి, ఏటూరు నాగారం మీదుగా వాజేడు చేరుకోవాలి. బొగతకు ప్రయాణ మార్గాలు భూపాలపల్లి వైపు నుంచి వచ్చేవారు ఘన్‌పూర్, ఇంచర్ల మీదుగా ములుగు వాజేడు రోడ్డుకు చేరుకోవచ్చు. ఈమార్గంలో ప్రయాణించే పర్యాటకులు ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన రామప్ప దేవాలయాన్ని కూడా సందర్శించే అవకాశం ఉంది. బొగత జలపాతానికి చేరుకునే మార్గం కూడా పచ్చని ప్రకృతితో నిండి ఉంటుంది, ఇది పర్యాటకులకు మరపురాని అనుభూతిని ఇస్తుంది. బొగత అందాలను చూడటానికి పెద్ద సంఖ్యలో పర్యాటకులు క్యూ కడుతున్నారు.

## రేపట్నుంచే ఐబీపీఎస్ ప్రిలిమ్స్ ఆన్‌లైన్ పరీక్షలు..

దేశవ్యాప్తంగా బ్యాంకు ఉద్యోగాల కోసంపోటీపడే నిరుద్యోగులకు ముఖ్యమైన పరీక్షల్లో ఒకటైన ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బ్యాంకింగ్ పర్సనల్ సెలెక్షన్ ప్రొబేషనరీ ఆఫీసర్ ప్రిలిమ్స్ 2025 రాత పరీక్షలు రేపటి నుంచి ప్రారంభంకానున్నాయి. ఇప్పటికే ఐబీపీఎస్ అధికారిక వెబ్‌సైట్‌లోఅడ్మిట్ కార్డులను విడుదలచేసింది. దరఖాస్తు చేసినఅభ్యర్థులుత మరిజిస్ట్రేషన్ నంబర్, రోల్‌నంబర్, పాస్‌వర్డ్ లేదా పుట్టినతేదీ వివరాలు నమోదు చేసి హాల్‌టికెట్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. హాల్‌టికెట్ లేకుండా పరీక్ష కేంద్రంలో ప్రవేశం లేదు కాబట్టి ప్రతి అభ్యర్థి తప్పనిసరిగా దానినితీసుకెళ్లాలి. ఈ ఏడాది ఐబీపీఎస్ పీవో ప్రిలిమ్స్ పరీక్షలు ఆగస్టు 17,23,24తేదీల్లో దేశవ్యాప్తంగా వందలాదిపరీక్షా కేంద్రాల్లో నిర్వహించబడతాయి. ఈ పరీక్షలు పూర్తిగా ఆన్‌లైన్ విధానంలో(కంప్యూటర్‌ఆధారిత పరీక్ష) జరుగుతాయి. ప్రతి అభ్యర్థికి వేరువేరు ప్రశ్నాపత్రం సిస్టమ్ ద్వారా రూపొందించబడుతుంది.

